# జైమిని Jaimini

**Astrological Bi-lingual monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**August 2017**





# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

**Volume-1 ; Issue-2** **7-8-2017** **సంపుటి- 1సంచిక-2**

श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present Daśā Adṛḍhakarmā by Aṣṭakavarga-Gocāra [Transit ],Dṛḍhādṛḍhakarmā by Yoga.Thus the micro level technique of the predictions.

## The best articles in "July 2017"

1- How to predict Darpana dasa-T.Dileep

2- జైమిని విధానంలో జాతక విశ్లేషణ {చర దశ} -Ch-చంద్రశేఖర రావు

3- జైమిని లో వైద్య జాతకం ? సత్యారావు.పి

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly Magazine

## Telugu & English

Volume-1 ; Issue-2 Aug 2017

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh

3-YVLN Prasad

4-Chandrasekhar Rao

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-K.Nirmala Devi

9-Dr. Sunadari Prakhya

10-N.Kamala Devi

11-P.Nanaji Patnaik

12-P.V.Ramana

## CONTENTS

1-సంపాదకీయం – సంపత్ కుమార్ . M

2-జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

3- జైమిని విధానం లో అద్భుతమైన “షోడశ లగ్నాలు” – సంపత్ కుమార్ .M

4- ఉపపదము & అవివాహిత జాతకములు -సత్యారావు.పి

5- ఆత్మకారక- ఆరూఢ విషయాల్లో “వేమూరి వారి విశిష్ట పద్ధతి – సంపత్ కుమార్.M

6-“పదనాథాంశ దశ”- శ్రీవేమూరి వారి విధానం - దిలీప్ తూమాటి

7- కారకాంశ- మంత్రోపాసన- డా. సుందరి ప్రఖ్యా

8-నంద్యాలలో గెలుపెవ్వరిది? సంపత్ కుమార్.M

9- Date of Jaimini : 17-4-3242 B.C - Sampath Kumar. M

10-UpapadaLagnam-Upapadam – -Y.V.L.N Prasad

11-Your technical difficulties solved-

This month on “Jaimini”- 69 Years ago

Letters to the Editor-

Your Personal Problems Solved-

Market Forecasts for Aug 2017-

Quiz-1

Next Issue features....................

Kindly send your opinion on

“The best article”

Before 31-08-2017

# సంపాదకీయం

**జైమిని ద్విభాషా అంతర్జాల మాసపత్రిక** రెండవ సంచిక ఇది. ఇందులో కొన్ని నూతన విషయములు చేర్చడం జరిగింది.ముఖ్యంగా జైమిని విధానం లో ఫలితములు 97 శాతం చెప్పగలిగే ప్రావీణ్యత ఈ గ్రూప్ సభ్యులందరికీ కలిగించాలనే సదుద్దేశ్యంతోనే పత్రిక ప్రారంభించడం జరిగింది.**2018-2019** సంవత్సరంలో అప్పటిదాకా పత్రికలో ప్రచురితమైన తెలుగు వ్యాసములన్నీ ఒక పుస్తకంగా ప్రచురించడం జరుగుతుంది.

ఈ సంచికలో **2019 ఆంధ్రరాష్ట్ర ఎన్నికల** విషయంగా ఒక **Quiz** ప్రారంభించడమైనది.

**20** నెలల ముందుగా ఇది అవసరమా? అని అనిపించవచ్చు.కానీ భవిష్యత్తు ఎంత ముందుగా చెప్పగలిగితే అంత గొప్ప విషయం కదా , అదీగాక ఎన్నికలు సమీపించే సమయంలో పార్టీల వారూ , సంస్థలూ సర్వేలు చేయిస్తారు-చేస్తారు, అపుడు జ్యోతిష విశ్లేషణ అంతా సర్వేల ఆధారంగా చెప్పే ప్రమాదం ఉన్నది.కనుక సర్వేలకంటే ముందుగానే మనం వాటి ప్రభావం మనపై పడకుండా మనం విశ్లేషించాలి.

మరొక విషయం, అందరూ కనీసం ఒకటి -రెండు ఉదాహరణలతో గతం గూర్చిగానీ, భవిష్యత్ గూర్చి గానీ వ్యాసం వ్రాయడానికి ప్రయత్నించండి.**పరాశర-జైమిని** మిశ్రిత విధానం లోకూడా వ్రాయవచ్చు.పూర్వకాలంలో జ్యోతిష పండితుల వాక్కు నిజమవడానికి కారణం వారంతా, **రాశి-నవాంశ-ఆరూఢచక్రం** మూడూ వేసి పరిశీలించడమే అన్న విషయం మరచిపోకండి. దశా విధానం పరాశరవింశోత్తరి లేదా జైమిని రాశి దశా విధానం ఏదైనా వాడవచ్చు.

**ఈ పత్రిక ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నది అన్న విషయం గుర్తుంచుకోండి.జరిగినది విశ్లేషించడం ఒక వంతు, జరుగబోయేది చెప్పడం మరొకవంతు. రోజూ ఒక్క అరగంట జైమిని పఠనానికి నియమం ఏర్పరుచుకోండి, ఒక్క సంIIలో గొప్ప జ్యోతిష్కులవుతారు.SK**

స్వస్తి

**Un-published** ***5th Chapter*** **of “Upadesa Sutras”**

**ఈ అముద్రిత జైమిని ఉపదేశ సూత్ర పఞ్చమాధ్యాయము శ్రీ శ్రీపాద వేంకటరమణ దైవజ్ఞుల నుండి శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి గారి ద్వారా శ్రీ రవీంద్ర భగవత్ గారికి చేరినది. వీరి ద్వారా సంపత్ కుమార్ వద్దకు చేరినది. దీనిని సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానముతో ప్రప్రథమముగా ఈ ఇ-మాగజైన్ లో ప్రచురించుచున్నాము.**



**- సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- మేడవరపు సంపత్ కుమార్ -కాకినాడ**

## జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

## పఞ్చమాధ్యాయ:- ప్రథమపాద: { 58 సూత్రాణి }

### అథ పఞ్చమాధ్యాయే ప్రథమ: పాద:

గత సంచిక తరువాయి.........................................................................................

### ప్రతిజ్ఞా దృష్టాంతానురోధాత్ 5-1-8

సంస్కృత వ్యాఖ్య:- దృష్టాంతస్య అనురోధాత్ ఉక్త ఫలస్య నాన్యథా . ప్రతిజ్ఞాభావ: ।

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం**- చెప్పిన ఫలితములకు ఉదాహరణలు ఇచ్చుట వలన , భావయోగ ఫలితముల ప్రతిజ్ఞకు భంగమేమీ కలుగదు.

### రేతసిగ్యోల్పమ్ 5-1-9

సంస్కృత వ్యాఖ్య:- పుత్రాది సంబంధినాం నిషేకాది నిధనాంతం ఫలాదేశ ఇతి భావ: ।

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం**- ఈ సూత్రం జైమిని మహర్షి గురువైన వ్యాస మహర్షి తన “బ్రహ్మసూత్రం” గ్రంథం లో రేతసిగ్యోగోఽథ”3-1-26; అను సూత్రమును పోలియున్నది. పుట్టిన దగ్గరనుంచీ గిట్టినంత వరకూ సకల సంబంధ విషయములు చక్కగా చెప్ప వచ్చును.

### దార-భాగ్య-లాభ-రి:ఫలాభనాధ పూర్ణే వా పాక సమృద్ధి: 5-1-10

సంస్కృత వ్యాఖ్య:- చతుర్థ-ద్వితీయ- సప్తమ-దశమనాథానాం పూర్ణబలేన దశా కాలే సమృద్ధిర్వాచ్యో భవతి ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం - 2-4-7-10 అధిపతుల బలాధిక్యము చేత , వారున్న రాశి దశల కాలములో శుభ ఫలితములు జరుగును.

## తదక్ష్యేణ వా విశేష: 5-1-11

**సంస్కృత వ్యాఖ్య:**- తస్య అధిబలేన వా విశేషతో తదంశ ద్రేకాణాధినాథ బలేన ఫలాదేశ ఇతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం - 2-4-7-10 అధిపతులున్న రాశి దశలే గాక వారున్న నవాంశ-ద్రేక్కణ అధిపతుల బలమునననుసరించి కూడా ఆ రాశి దశలలో శభ ఫలితములు జరుగును.

## దశానయనాది నాథకారకయో: స్వాంశై: భావ ఋక్షాణి 5-1-12

సంస్కృత వ్యాఖ్య:- నాథ-కారకయో: అంశయోగేన భావేషు,యోగేషు చ భావానాం తేషాం జన్మ నక్షత్రాణి కల్పనీయానీత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం - రాశి దశా నాధుని, కారకుని నవాంశలను పరిశీలించి మరియు భావ యోగములను పరిశీలించి, భావాధిపతుల నక్షత్రములను ఏర్పరచుకోవాలి.

## తదధిగమనం ఉత్తర ఊర్ధ్వయోరావిష్కృతం హి 5-1-13

సంస్కృత వ్యాఖ్య:- తదధిగమనమంశకాత్ పూర్వోత్తరయోస్పికోఽతిరేకేణ భావానాం నక్షత్రం పరికల్పనీయమితి భావ: । తథా చ । పూర్వోత్తరారంభావసాన రాశిభ్యాం యథా యథా సంపద్యమాన యోగేషు శుభాఽశుభే పరిచింతనీయమిత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం - హి= నిశ్చయముగా , వారి నక్షత్రములను కల్పించి, ఆ రాశుల ముందు-వెనుక భావములను కూడా పరిశీలించి శుభాఽశుభ ఫలితములను చెప్పవలయును.

## సపర్యాయస్సమంతాత్ 5-1-14

సంస్కృత వ్యాఖ్య:- సమంతాత్ = సర్వత్ర దశాయాముపగ్రహేషు చ ।

సంపత్కుమార్ తెలుగు వ్యాఖ్యానం - దశా విషయములోనూ, గ్రహముల విషయములలోనూ, పర్యాయ క్రమమునసరించి నక్షత్రములను కల్పించి అంతటా ఫలితములను చెప్పవచ్చును.

## కాలేన జూకోపహత: 5-1-15

సంస్కృత వ్యాఖ్య:- స్వస్థా: స్వరాశిత: కాలేన= కాలసంబంధ యోగే బలేన సప్తమాద్వా తాదృశబలేన తస్మాదేవ సర్వత్ర విచింతనీయమితి భావ: ।తథా చ స్వస్థ: స్థితరాశికాలీనా ఫలస్య రాశినా వర్జయిత్వా జూకహత: = సప్తహత: ,సాహతస్స్వర: ,సప్తవింశతి హృత: వస్త్రపూర్వకనవకదాన విశోధనాభ్యాం పూర్వాపరాభ్యాం నక్షత్రమేతీతి భావ: ।సారశిష్ట:= అవశిష్టత: నవకదాన విశోధకేన లాభోర్ధేన వా శిష్టనక్షత్రస్య లాభే సతి సార్ధ చతుష్టయయోగేనైవ , జన్మానుజన్మ త్రిజన్మ నక్షత్రాణాం కాణాసంభవానాం యదుద్దిశ్య యదుదేతి తదవేత్యర్థ: । ఉక్తం చ-

శ్లో॥ ఆరూఢలగ్న ముదయాదనువర్ధయిత్వాసప్తాహతాసుహృతాదవశిష్ట ఋక్షం।
జన్మానుజన్మ నవభాగమితేషు జన్మనక్షత్రమేతి చతురర్ధయుతేన తస్య॥ ఇతి-

సంపత్కుమార్ తెలుగు వ్యాఖ్యానం - లగ్న రాశినుండి గాని, సప్తమ రాశినుండి గానీ బలమును నిర్ణయించి ఈ విధమైన గణితమును చేయవలయును.ఆరూఢ లగ్నం నుండి **స్వస్థ:= స్వ అనగా ఆత్మకారకుడు,** ఆత్మ కారకుడున్న రాశి వరకు లెక్కించి ( రాశి చక్రం లో ), సప్త హత:= 7 సంఖ్య చే గుణించి, సప్తవింశతిహృత:= 27 చే భాగించగా , వచ్చిన నక్షత్రమునకు జన్మ-అనుజన్మ నక్షత్రములూ, మూడు త్రిజన్మ నక్షత్రములూ పరిశీలించి ఫలితములు చెప్పవలయును.శేషించిన నక్షత్రము జన్మ నక్షత్రమునకు లాభ రాశి యందున్నచో ఆ రాశిదశ విశేష శుభ ఫలితములనిచ్చును. ఇదే విధముగా గోచారమునుకూడా పరిశీలించవచ్చును.

**ఉదాహరణ-** సంపత్ కుమార్; 21-05-1957; రాత్రి-7.53-కాకినాడ;

ఆరూఢలగ్నం= కన్య, ఆత్మకారకుడు = గురుడు సింహరాశిలో ఉన్నాడు, కన్య నుంచి సింహరాశి వరకూ లెక్కించగా 12 రాశులయినవి. దీనిని 7 చేత గుణించి, 27 చేత భాగించగా, 12 X 7= 84 ÷ 27= 3 శేషం వచ్చినది. అనగా అశ్విన్యాదిగా కృత్తిక అయినది

ఈ కృత్తికకు అనుజన్మ నక్షత్రము=ఉత్తరఫల్గుని, జాతకుని మూడు నక్షత్రములూ ధనిష్ఠ- మృగశిర- చిత్త అయినవి.

శేషించిన నక్షత్రము కృత్తిక అయినది. ఇది జన్మ నక్షత్రమునకు అనగా ధనిష్ఠ మూడవ పాదం కుంభరాశికి మూడవ రాశి అయిన మేషములోనూ, నాల్గవ రాశి అయిన వృషభములోనూ ఉన్నది. ఈ రెండు రాశులూ ఉపచయ - కేంద్ర రాశులయినవి. కనుక ఈ రెండు రాశి దశలూ (మేష-వృషభ రాశి దశలు) జాతకునకు విశేషముగా యోగించును.

రాశి దశలు చాలా రకములున్నవి . ఏ విధమైన రాశి దశను గ్రహించవలెనను సందేహము కలుగుచున్నది. జైమిని మహర్షి సూత్రరీత్యా చెప్పినవి 11 దశలు మాత్రమే, ఇందు అన్ని రకముల దశలలోనూ పై రాశులను గ్రహించవచ్చును. కానీ ఆ రాశి దశల విశేష నియమములు మాత్రము దీనికంటే బలవత్తరముగా పని చేయును.

సంపత్ కుమార్ జాతకములో- మేష- వృషభ రాశి దశలు , ఈ దశలలో యోగించాయి.

**1-చరపర్యాయ దశలోనూ-**

**2-త్రికోణ దశలోనూ- 2008 -2020** వరకూ **వృషభ దశ - మేషదశ 2023**వరకూ ఉన్నది

**3-లగ్న దశలోనూ**- 2006 నుండి 2021 **వృషభ- మేష రాశి దశలు** ,

**4-నవాంశ దశలోనూ**- 2015 నుండి 2027 వరకూ **మేషదశ**

**5-వర్ణద దశలోనూ**- 2004 నుండి 2019 వరకూ **వృషభ- మేష రాశి దశలు**

**6-శూల దశలోనూ**- 1957-1969 **వృషభ దశ** బాగా జరిగింది; 1969-72 **మేషదశ** Mixed . వర్తమానంలో 2018 వరకూ తులాదశ, తరువాత కన్యాదశ 2024 వరకూ జరుగుతాయి. చాలా చాలా చక్కగా శుభఫలితాలు జరిగాయి, జరుగుతున్నాయి కూడా.

## గోచార విషయము

### విషయాదిగుణౌజేర్వ్యాప్తరీశిష్ట 5-1-16 [ ? ]

సంస్కృత వ్యాఖ్య:- చాపాది ప్రభవాది రాశీ పంచబి: పంచభి:పరికల్ప్య వాయ్వ్యానయనం చ ప్రదర్శయతి। ఉక్తం చ ।

**శ్లో ॥ తాత్కాలి రాశికే యుక్తే జీవేజాతే న సంశయః।**

**తత్త్రికోణ గతో వాఽపి ఉదాయారూఢయోర్బలమ్ ॥**

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం – ఈ సూత్రమునందు వ్యాకరణ దోషమున్నది, కనుక సంస్కృత వ్యాఖ్యననుసరించి వివరించడమైనది. ధనుస్ , మేషాదిగా అయిదు రాశుల చొప్పన త్రికోణ రాశులను ర్పరచుకోవాలి.ఆరూఢ లగ్నములోనూ దానికి త్రికోణ రాశులలోనూ గోచారం లో గురుడు సంచరించు కాలం లో శుభఫలితాలు జరుగుతాయి.

**ఉదాహరణ-** సంపత్ కుమార్; 21-05-1957; రాత్రి-7.53-కాకినాడ;

ఆరూఢలగ్నం= కన్య, దీని త్రికోణ రాశులు మకరం- వృషభం, ఈ రాశులలో గోచార గురుని సంచారం శుభఫలితాలను ఇస్తుంది.

**అపరిమితే జీవేన స్వాంశే 5-1-17**

సంస్కృత వ్యాఖ్య:- పరిమితే స్థాన జీవేన లభేద్యది ద్రేక్కాణతో నవాంశవింశత్యుత్తమ-మధ్యమ- కనిష్టికాఖ్యేషు వయోనుమానేన కల్పనీయమిత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం – ద్రేక్కాణములో నవాంశలో కూడా , ఉత్తమ-మధ్యమ-కనిష్టికలనే మూడు విధములుగా వయసును విభజించి , ఒక్కొక్క విభాగమునకు 20 సంవత్సరముల చొప్పన , గురుని గోచారరీత్యా ఫలితములను చెప్పవలయును.

**రాజ కాలయోశ్చ పూర్వపరామర్శ: 5-1-18**

సంస్కృత వ్యాఖ్య:- రాజకాలయో: ,లగ్న-సప్తమయో:,పూర్వాపర సంబంధేన యుగ్మానుసార బలేన వర్షాణి ప్రకల్ప్య సప్తమాదేవ మాసానయనం। ఉక్తం చ ।

**శ్లో ॥ ఆరూఢం చన్ద్రలగ్నం స్యాత్ విలగ్నం కర చేష్టిజం ।**

**ప్రశ్నకార్యంతు మాస: స్యాత్ పాదచ్ఛాయాగుణో స్మృతమ్ ॥**

కాలోత్ర ప్రధాన ఇత్యత్ర ,,తాత్కాలిక కాలోద్భవలగ్నమేవ ప్రధానమిత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం – రాజ,కాల పదములకు కటపయ రీత్యా 1-7 వచ్చును. అనగా లగ్న-సప్తమముల సంబంధముచే, ద్రేక్కాణ-నవాంశములను పరిశీలించి, సంవత్సర విభాగమును నిర్ణయించవలయును.

ఇచట తత్కాల లగ్నమే ప్రధానము. చన్ద్ర లగ్నము ఆరూఢలగ్నమగును. పృఛ్ఛకుని అవయవ చేష్టననుసరించి నవాంశలగ్నమేర్పడును.రాశిలోని భాగలననుసరించి నెలలను ఏర్పరచవలయును.

### కాలో౽త్ర ప్రధాన: 5-1-19

సంస్కృత వ్యాఖ్య:- అత్ర నష్టజాతకే తాత్కాలిక ప్రశ్నకాలలగ్నమేవ ప్రధానమిత్యర్థ: ।

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం –** జన్మజాతకము లేని వారికి , ప్రశ్నకాల లగ్నముననుసరించి అన్ని ఫలితములనూ చెప్పవచ్చును.

### తచ్చేష్టానియమాచ్చ 5-1-20

సంస్కృత వ్యాఖ్య:- పృఛ్ఛకస్య కరచేష్టాం సంభావ్య కాలాంగేషు విలగ్నం కల్పనీయమిత్యర్థ:।

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం –**ప్రశ్న అడుగుటకు వచ్చిన వ్యక్తి యొక్క చేష్టలను గమనించి , ఆ సమయములో అతడు స్పృశించిన అవయవములను బట్టి కూడా లగ్నమును నిర్ణయించ్వచ్చును."బృహజ్జాతకము" లోని **కాలాంగాని వారాననమురో హృత్ క్రోడ వాసొభృత:-** అన్న శ్లోకముననుసరించి మేషాది రాశులను కల్పించవలయును.

### అవిశేషాభ్యంతర యోగే ప్రోసవృద్ధి: 5-1-21

సంస్కృత వ్యాఖ్య:- అవిశేషాభ్యంతర యోగే విశేషత: , అభ్యంతరయోగే సతి ప్రోస వృద్ధి:। సర్వత్ర సైకోనిరేక ఇతి కల్పనీయమితిభావ:।

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం –** జన్మ ప్రశ్నకాల లగ్న చక్రమునకు, అవయోగములున్నచో కార్యసిద్ధి లో నెలలను పెంచవలయును, శుభయోగములున్నచో కొద్దినెలల లోనే ఫలితము జరుగునని చెప్పవలయును.

### పరాత్పరతరత: 5-1-22

సంస్కృత వ్యాఖ్య:- పరా=ఉక్తరాశిపర రాశ్యాత్ సప్తమారూఢత: , సప్తమ త్రికోణే వా ఉక్తఫలం భవతీతి భావ: । ఉక్తం చ ।

**శ్లో ॥ అనీచ దృశాధిప క్షేత్రే వర్తతే భాస్కరే యదా।**

**తత్సప్తమ త్రికోణే వా తత్ఫలం భవతీతి।**

**సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం –** జన్మఫలితములను చెప్పునపుడు మాత్రము , లగ్నము- దాని సప్తమములలో బలమైనది + ఆరూఢ లగ్నము, లేదా బలమైన రాశియొక్క త్రికోణ రాశులు ఫలిత విషయమును తప్పక సూచించును.-

రవి, ఇతర గ్రహముల ఉచ్చ దృష్టి కలిగిన రాశిలో ఉన్నపుడు, ఆ రాశియొక్క సప్తమ రాశిగానీ, దాఇ త్రికోణ రాశులందుగానీ ఆయా ఫలితములు జరుగును.

ఉదాహరణ- గురుడు, మకరం లో నీచపొందిననూ , గురుని సప్తమదృష్టి కర్కాటకం- వృషభం-కన్యలపై ఉండును, అపుడు కర్కాటకం- వృషభం- కన్యలలో రవి ఉన్నచో , ఆ రాశులు లేదా వాటి త్రికోణ రాశులు సమ్బంధిత భావఫలితములనిచ్చును.

..........................................................................................................................**సశేషమ్ 7-7-2017**

## Book Reviews

**Authors are requested to send their books in 2copies for review .**
**Readers are also can submit the epitome of the astrological books either in Telugu or English.**



# జైమిని విధానం లో అద్భుతమైన "షోడశ లగ్నాలు"



- మేడవరపు సంపత్ కుమార్

ఫలితజ్యోతిషం వివరించే సందర్భంలో అతి ముఖ్యమైన లగ్నాలతోనే చాలాఫలితాలు తెలియజేయవచ్చు. వాటివివరాలను తెలియ జేస్తున్నాను.

1- ద్రేక్కాణ లగ్నం-

2-నవాంశలో ద్రేక్కాణ లగ్నం-

3-ఆరూఢలగ్నం-

4-ఉపపద లగ్నం-

5-కారకాంశ లగ్నం-

6-తారాలగ్నం-

7-నక్షత్ర లగ్నం-

8-దివ్య లగ్నం-

9-త్రిప్రవణ లగ్నం-

10-ఇందు లగ్నం-

11-శ్రీ లగ్నం-

12-స్ఫుర లగ్నం-

13-హొరా లగ్నం- ఈ హొరా లగ్నం **వృద్ధ కారిక- రాఘవ భట్ట** [ సావయవ ]- **పరాశర** విధానాలుగా మూడు రకములుగా ఉన్నది.

14-సపాద ఘటికా లగ్నం- 15-ఆయుర్ లగ్నం- 16-ఘటికా లగ్నం-

17- జన్మలగ్నం-

18-నవాంశ లగ్నం-

ఇంకనూ , వర్ణద-భావ-ప్రాణపద లగ్నములున్నవి, కానీ పైన చెప్పిన షోడశ లగ్నములకు విశేష ప్రాధాన్యము కలదు. ఈ లగ్నములతో బాటు 1- **యోగద గ్రహము**, 2- **కేవల గ్రహము** పరిశీలించి జాతకమును విశ్లేషించినచో ఖచ్చితమైన ఫలితములను చెప్పవచ్చును. యోగ గ్రహములు పరాశర విధానములో వింశోత్తరీ దశలలోనూ యోగవంతమైన ఫలితములను ఇచ్చుచున్నవి.

పైన చెప్పిన షోడశ లగ్నములలో నాలుగు ముఖ్యమైన లగ్నములున్నవి, అవి 1-దివ్య లగ్నం-2-త్రిప్రవణలగ్నం ;3-ఇందులగ్నం; 4 -శ్రీ లగ్నములు, ఇవి విశేష రాజయోగములను తెలియజేయును. శ్రీ వేమూరి రామమూర్తి శాస్త్రి గారు , అన్ని జాతకములకు తప్పనిసరిగా ఈ నాలుగు లగ్నాలూ కట్టేవారు.

-**త్రిప్రణవ లగ్నం** లో ఉచ్ఛస్థుడైన శుభగ్రహమున్నచో రాజయోగము కలుగును, అనగా - రాజకీయముగా ఉన్నత పదవిని పొందును.

-**ఇందు లగ్నము** లో నీచ గ్రహమున్ననూ , జైమిని దృష్టి తో చూచిననూ రాజయోగము కలుగును,

-**శ్రీలగ్నము**నకు పంచమం లో శుభగ్రహములున్న రాజయోగము.

-**దివ్య లగ్నము**ను శుభులు చూసినచో రాజయోగముకలుగును,

ఈ విధముగా ముఖ్యమైన నాలుగు లగ్నములతో ఉన్నతపదవులను, యోగములను తెలుసుకొన వచ్చును. ఈ లగ్నముల గణితమంతయూ జైమిని Light software లోనూ, జగన్నథ హోరా Software లోనూ లభించుచున్నవి, చాలాలగ్నములకు గణితము చేయనవసరము లేదు.

**ఉదాహరణ- జ్యోతిబసు- 08-07-1914; 11.00 AM; Kolkata.**




| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **As:** | 13 Kanya 09 | **Su:** | 22 Mith 38- BK | **Mo:** | 0 Makar 52- DK | **Ma:** | 14 Simh 31- MK |
| **Me (R):** | 5 Kark 37- PK | **Ju (R):** | 28 Makar 36- Ar | **Ve:** | 28 Kark 49- AK | **Sa:** | 2 Mith 18- GK |
| **Ra:** | 15 Kumbh 52 | **Ke:** | 15 Simh 52 | **HL:** | 21 Dhanu 44 | **GL:** | 20 Kanya 44 |

ఈ జాతకములో ఇందులగ్నము సింహం- ఈ సింహరాశిని, మకరములో నీచను పొందిన గురుడు –చంద్రునితో కలసి చూచుచున్నాడు, *******

# ఉపపదము & అవివాహిత జాతకములు



- సత్యా రావు . పి

ఉపపదము పై శ్రీ జగదీశ్ రాజ్ రత్ర గారు ఒక నూతన పరిశోధన అంశమును వివరించారు. ఇది ముఖ్యముగా వివాహ విషయములో చాలా ప్రాధాన్యతను సంతరించుకొన్నది.

ఈ ఉపపదమునకు జైమిని అధికార సూత్రము

"ఉపపదం పిత్రను చరాత్"

అనగా లగ్నాధిపతి ఉన్న రాశిని పిత్రు అన బడును. అనుచర అనగా దానికి అనుసరించి వెనుక ఉన్నది. అనగా భర్తకు భార్య అనుసరించి ఉండును. అదే విధముగా భార్యకు భర్త ముందుండును. కాబట్టి అగ్రచరుడు అగును.

జగదీశ్ రాజ్ రత్ర గారు నిర్ణయము ప్రకారము ఉపపదమును ఈ క్రింద విధముగా నిర్ణయించవలెను.

<u>పిత్ర లగ్నము:</u> ఏ లగ్నానికైనా ముందుగా లగ్నాదిపతి ని గుర్తించి, ఆ లగ్నాధిపతి ఎక్కడ వుంటే ఆ స్థానాని పిత్ర లగ్నంగా భావించి దానికి PL అని గుర్తించాలి అది పిత్ర లగ్నము అవుతుంది.

<u>అనుచరము:</u> ఇది పురుష జాతకమునకు లెక్కించాలి. అనగా PL బేసిరాశి ఐనచో అనుచర రాశి ముందుకి, PL సరి రాశి ఐనచో అనుచర రాశి వెనుకకు లెక్కించాలి.

అగ్రచరము: ఇది స్త్రీ జాతకమునకు లెక్కించాలి. అనగా PL బేసిరాశి ఐనచో అగ్రచరమును వెనుకకు, PL సరి రాశి ఐనచో అగ్రచరమును ముందుకు లెక్కించాలి.

ఈ విధముగా అగ్రచర, అనుచర రాశులను నిర్ణించిన తరువాత ఆ స్థానాదిపతి, అక్కడనుంచి ఎన్నవ రాశి లో ఉన్నడో చూచి, అక్కడనుండి అన్నవ స్థానము "ఉపపదము" అవుతుంది.

కొన్ని ముఖ్య సూత్రములు:

1. ఈ ఉపపదమునకు, ఉపపదాధిపతికి శుభగ్రహ సంబందము వుంటే (జైమిని దృష్టులు) వైవాహిత జీవితము సుఖముగా ఉండును. పాప గ్రహ సంబంధము వలన చెడు ఫలితములు కలుగును.

2. ఉపపదములో కేతువు ఉండి శుభ దృష్టి లేనిచో వివాహ భంగము, ఇతర పాప గ్రహ సంబంధము వలన వియోగము కలుగును.

3.ఉపపదమును[అధిపతిని] కేతువు చూస్తే, శుభ సంబంధము లేనిచో వివాహము కాదు.

**4.** ఉపపదములో కేతువు ఉండి ఉపపదాధిపతిని కేతువు చూస్తే, వివాహము జరుగదు.

**గమనిక**: లగ్నాదిపతి గాని, అనుచర, అగ్రచర స్థానాధిపతులు గాని వక్రిస్తే, దాని వెనుక రాశిని గ్రహించాలి.

**Ketu by aspect or conjunction on UPAPADA or its lord denies marriage.**

ఈ దిగువున కొన్ని **అవివాహిత జాతకములు** పరిశీలించగలరు.

ఇవి రెండు విధములైన పద్ధతులలో చక్రములు వేయడమైనది. జన్మ వివరములు కూడా ఇవ్వడమైనది. పరిశీలకులు, విద్యార్థులు ఉపపద విషయములో చాలా కచ్చితమైన ఫలితమలన వివరింపవచ్చును.

## Chart-1







Chart-2




DOB : 08.05.1957
TOB : 00:39 (AM)
POB : VIZAG
FEMALE CHART


(బు)
కేతువు
ఉపపదాదిపతి
బుదుడు కేతువు తో
కలయిక
వివాహము జరుగలేదు
Chart-2
PL
అగ్రచర
ఉపపదము

# Chart-3


Natal Chart
రాశి
Natal Chart:
Date: August 6, 1960
Time: 6:45:00
Time Zone: 5:30:00 (East of GMT)
Place: 83 E 18' 00", 17 N 42'
Visakhapatnam, India
Lunar Yr-Mo: Sharvari - Sravana
Tithi: Sukla Chaturdasi (Ve) (24.11% left)
Vedic Weekday: Saturday (Sa)
Key Info
Houses
Amsa rulers
KP


DOB : 06:08.1960
TOB : 06:45 (AM)
POB : VIZAG
MALE CHART


అనుచర
కేతువు
ఉపపదాదిపతి రవి పై
కేతువు దృష్టి
వివాహము జరుగలేదు
Chart-3
బు
రవి PL
ఉపపదము

# Chart-4


Natal Chart
చం
ర
శు
బుకు
కే
గు
రాశి
రా (శ)
ల
Natal Chart:
Date: April 29, 1979
Time: 22:30:00
Time Zone: 5:30:00 (East of GMT)
Place: 79 E 09' 00", 18 N 26'
Karimnagar, India
Lunar Yr-Mo: Siddarthi - Vaisakha
Tithi: Sukla Chaturthi (Me) []
(71.53% left)
Vedic Weekday: Sunday (Su)
Key Info
Houses
Amsa rulers
KP


బు కు శు
ర
చం
కే
DOB : 29.04.1979
TOB : 22:30 (pm)
POB : KARIMNAGAR
MALE CHART
గు
రా (శ)
ల


అనుచర
కేతువు
ఉపపదాధిపతి గురు పై
కేతువు దృష్టి
వివాహము జరుగలేదు
Chart-4
గు PL
ఉపపదము

# Chart-5


Natal Chart
కే
శ
శు
గుర
బు
చం
రాశి
ల
కు
రా
Natal Chart:
Date: March 24, 1975
Time: 3:20:00
Time Zone: 5:30:00 (East of GMT)
Place: 82 E 01' 00", 16 N 35'
Amalapuram, India
Lunar Yr-Mo: Ananda - Phalguna
Tithi: Sukla Ekadasi (Ma) [N
(14.37% left)
Vedic Weekday: Sunday (Su)
Key Info
Houses
Amsa rulers
KP


గు
ర
శు
కే
శ
బు
DOB:24.03.1975
TOB : 03:20 (AM)
POB : AMALAPURAM
MALE CHART
చం
కు
ల
రా


కేతువు
P L
ఉపపదం పై కేతువు దృష్టి
అనుచర
వివాహము జరుగలేదు
Chart-5
ఉపపదము

# Chart-6


Natal Chart
రాశి
Natal Chart:
Date: May 23, 1974
Time: 23:45:00
Time Zone: 5:30:00 (East of GMT)
Place: 82 E 13' 00", 16 N 56'
Kakinada, India
Lunar Yr-Mo: Ananda - Jyeshtha
Tithi: Sukla Tritiya (Ma) [Nit
(86.38% left)
Vedic Weekday: Thursday (Ju)
Key Info
Houses
Amsa rulers
KP


శు
బు
ర
కే
కు
చం
శ
గు
DOB : 23.05.1974
TOB : 11:45 (PM)
POB : KAKINADA
MALE CHART
ల
రా


కేతువు
ఉపపదము
PL
ఉపపదం లో కేతువు
వివాహము
జరుగలేదు
Chart-6
అనుచర

# Chart-7


Natal Chart
చం శ
రా
బు కు
ర
రాశి
కే శు
ల
గు
Natal Chart:
Date: July 25, 1970
Time: 12:45:00
Time Zone: 5:30:00 (East of GMT)
Place: 83 E 18' 00", 17 N 42'
Visakhapatnam, India
Lunar Yr-Mo: Sadharana - Ashadha
Tithi: Krishna Ashtami (Ra) [
(66.40% left)
Vedic Weekday: Saturday (Sa)
Key Info
Houses
Amsa rulers
KP


శ
చం
రా
కు
ర
బు
DOB : 25.07.1970
TOB : 12:45(PM)
POB : VISAKHAPATNAM
MALE CHART
కే
శు
గు
ల


ఉపపదము
Chart-7
ఉపపదంపై గురుని
శుభదృష్టి
PL కేతువు
శుక్రుడు
గురు
అనుచర

పై జాతకునికి ఉపపదము పై గురుని శుభ దృష్టి వలన వివాహము జరిగినది, తరువాత ఉపపదాదిపతి శుక్రుని తో కేతువు కలయిక వలన వివాహమైన సంవత్సరము లోపల విడాకులు పొందడము జరిగినది.

ఈ విధముగా జగదీశ్ రాజ్ రత్రా గారి ఉపపదము,ఉపపదాధిపతి గ్రహములననుసరించి వివాహము- దాంపత్య కుటుంబము గూర్చి చాలా చాలా ఖచ్చితముగా తెలుసుకొనవచ్చును.

వివాహము కుదుర్చునపుడు, వధూ-వరుల గ్రహమైత్రి- ఆయువు- సంతానము- అన్యోన్యమూ....మొ॥ వాటితో బాటు, పైన చెప్పిన విధముగా ఉపపదమూ,ఉపపదాధిపతీ పరస్పరమూ కేంద్ర-కోణ స్థానములందున్నచో ఆ దంపత్యము చాలా బాగుండును. అలాగాక పరస్పరమూ 6-8స్థానములైనచో వారి దంపత్యము కలహ ప్రదము గానూ అనారోగ్యమూ మొ॥ సమస్యలతో కూడియుండును. *******

## "చర నవాంశ దశ" ఎవరికి వర్తిస్తుంది ?

ఉపదేశ సూత్రాలలో మూడవ అధ్యాయం, రెండవ పాదం లో **చర నవాంశ దశ** నియమాలు చెప్పబడ్డాయి. రవి-శుక్రులకు అష్టమ స్థానం లో మహేశ్వర గ్రహమున్నా లేదా బ్రహ్మ గ్రహమున్నా చరనవాంశ దశ ద్వారా మరణ కాల నిర్ణయం చేయాలి. మహేశ్వర గ్రహమున్నచో ఆ రాశిదశా ప్రారంభం లోనూ, బ్రహ్మ గ్రహమునచో ఆ రాశిదశ చివరి భాగం లోనూ మరణం కలుగుతుంది,ఇందుకు అధికార సూత్రములిట్లున్నవి.

**1-ఇన-శుక్రాభ్యాం రోగయోః ప్రామాణ్యం నిధనమ్ 3-2-32**

**2-మహేశ్వర బ్రహ్మయోరాద్యంతయోః 3-2-333- చర నవాంశ దశాయాం నిధనమ్ 3-2-34**

# ఆత్మకారక- ఆరూఢ విషయాల్లో "వేమూరివారి విశిష్ట పద్ధతి"



- సంపత్ కుమార్ మేడవరపు

జైమిని విధానం లో **ఆత్మకారక- ఆరూఢములకు** చాలా చాలా ప్రాధాన్యత ఉన్నది.

1- ఆత్మకారకుని నిర్ణయించుటకు,"**ఆత్మాధిక: కళాదిభి: నభోగ: సప్తానామష్టానాం వా** " అనే సూత్రం తెలియజేస్తుంది. దీని ప్రకారం సప్తగ్రహములలో అధిక కళలు[భాగలు] పొందిన గ్రహము ఆత్మ కారకగ్రహము అవుతుంది.కానీ శ్రీ వేమూరి గురువుగారు కళా పదమునకు భాగలు గ్రహించకుండా లిప్తలు గ్రహించి ఆత్మకారక నిర్ణయం చేశేవారు,ఇది నిశ్చయంగా ఆశ్చర్యకర విషయమే. ఈ విషయం సోదాహరణంగా **1973** జనవరి అస్ట్రోలాజికల్ మేగజైన్ లో శ్రీ N.V.శాస్త్రి గారు ఒక చక్కని వ్యాసం రచించారు. ఆ వ్యాసంకూడా ఈ సంచికలో అనువదించి ప్రచురింపబడుతున్నది.

వేమూరి రామమూర్తి శాస్త్రిగారు భాగాధికుడని ఒకరిని, ఆత్మకారకుడని ఒకరిని, వేరు వేరుగా పేర్కొనే వారు.అందుకు నిదర్శనముగా వారి స్వహస్తాక్షరములతో వ్రాసిన జాతకములను తరువాత పేజీలో చేర్చడమైనది. గమనించగలరు.

**1- ఉదాహరణ-** 1960-12-16 ;రాత్రి 11-29 **; శ్రీ వేమూరి రామస్వామిశర్మ.**

ఈ జాతకములో అధిక లిప్తలు పొందిన **బుధుని ఆత్మకారకునిగా** నిర్ణయించారు.

అధిక భాగలు పొందిన గ్రహము= కుజుడు

గ్రహ సంపుటి- **రవి**-1°24́-6″; **చంద్ర**-8°-32́-0″-;**కుజ**-**23°-16́-2″**;**బుధ**-18°-**50́**-4″;

**గురు**-16°426́-0″;**శుక్ర**-14°-9́-0″;**శని**-22°-20́-4″;

**2- ఉదాహరణ- సత్యశ్రీనివాస శర్మ.వి** - జనన కాలవివరములు; **1964-06-21**; ఉదయం **12-07;** గ్రహ సంపుటి- **రవి**-6°28́-8″; **చంద్ర**-24°-48́-0″-;**కుజ**-9°-16́-8″;**బుధ**-1°-0́-12″;**గురు**-21°26́-04″;**శుక్ర**-5°-25́-08″;**శని**-9°-13́-02″;

ఇక్కడ భాగల రీత్యా – లిప్తల రీత్యా కూడా చంద్రుడు భాగాధికుడు + ఆత్మకారకుడి అయినాడు.

2- "**యావదీశాశ్రయం పదం ఋక్షాణాం**" అనే అధికార సూత్రం అనుసరించి, లగ్నాధిపతి లేదా రాశ్యధిపతి ఆ రాశినుంచి ఎన్ని రాశుల దూరం లో ఉండునో అక్కడనుంచి అన్నవ రాశి ఆరూఢం లేదా పదం అగును.

**స్వస్థే దారా:- సుతస్థే జన్మ** అనే రెండు విశేషసూత్రాల రీత్యా లగ్నాధిపతి **1-7** స్థానాలలో ఉంటే వరుసగా **4-10** ఆరూఢాలవుతాయని సంస్కృత వ్యాఖ్యానాలలో చెప్పబడినది. కానీ శ్రీ వేమూరి వారు ఈ విశేష సూత్రాలను పాటించలేదు.

# స్వస్థే దారా:

అసలు స్వస్థే అన్న పదమునకు అర్థం సంస్కృత వ్యాఖ్యాతలందరూ , స్వ అనుదానికి కటపయ కట్టి నాలగవ స్థానమని, స్వక్షేత్రమని అర్థాలు చెప్పారు, అది తప్ప అని పరిశీలనలో తెలుస్తున్నది, ఎలాగంటే "స్వ" అను దానికి కటపయ కట్టరాదు,

ఉపదేశ సూత్రముల అన్ని అధ్యాయములలో కూడా "స్వ" అను దానికి "**ఆత్మకారకుడు**" అనే అర్థం మాత్రమే స్వీకరించబడినది. కటపయ రీత్యా అర్థం వివరించ లేదు.

"స్వ" అను అక్షరముతో మొత్తం **28** సూత్రములున్నవి. గమనించండి.

ఎక్కడా కూడా కటపయ రీత్యా అర్థం వివరించలేదు. కేవలం ఆత్మకారకుడనే అర్థం మాత్రమే గ్రహించారు.

1-అథ స్వాంశో గ్రహాణాం 1-2-1

2-స్వ పితృభ్యాం కర్మ దాసస్థ దృష్ట్యా 1-1-24

3-స్వ దారగయో: శుక్ర-చంద్రయో: రాజచిహ్నాని 1-3-44

4-స్వాంశ వశాత్

5-స్వాంశే కేవల పాపసంబంధే

6-స్వస్మిన్నపి ఏవమ్

7-స్వ కేంద్రస్తాద్యా: స్వామినో నవాంశానామ్

8-స్వ భావ నాథాభ్యామ్

9-స్వ లేయ-మేషాభ్యామ్

10-స్వ త్రింశాంశే

11- స్వాంశేఽపి

12-స్వ భూచ్యాత్వతనమ్

13-స్వ కర్మభేదేన

14-స్వ కర్మ వ్యాఘ్రశ్చ

15-స్వ పితృభాగ్యయో:

16-స్వనాథ ప్రాణిని చ్యుతయో:

**17-శుద్ధ: స్వకాలే**

**18-స్వకారక వ్యతిరిక్తేషు.**

**19-స్వాంశగైశ్చ**

**20-స్వ త్రింశాంశ స్వ నీచభవనే**

**21-స్వ పితృవర్ణశ్చ**

**22-స్వేశ భూమిపుత్ర నీచాంశకశ్చ**

**23-స్వానంద తుల్యే వా 4-4-54**

**24-స్వ లగ్న నాథశ్చ**

**25-స్వ భాగ్యదార మాతృభావ సమేషు రాజాన:**

**26-స్వాంశవత్ అన్యత్ ప్రాయేణ**

**27-స్వ పితృపదాత్ భాగ్య-రోగయో:పాపసామ్యే కేమద్రుమ:**

**28-స్వాంశ గ్రాహ్యేత్ వర్ణ నామభి:**

కనుక, శ్రీ వేమూరి వారి ఆరూఢ లగ్న నిర్ణయంలో విశేష సూత్రముల అవసరం లేదు. కానీ స్వస్థే = ఆత్మకారకుడు లగ్నం లో ఉంటే, అపుడు ఆరూఢం **దార**= సప్తమం లోనూ, **సుతస్థే** =సప్తమంలో ఆత్మకారకుడుంటే ,**జన్మ**=లగ్నం లోనూ ఆరూఢం వేసుకోవాలని తెలుస్తున్నది, ఆత్మకారకుడు లగ్నంలో ఉన్నపుడు శ్రీ వేమూరి వారు ఆరూఢం ఎక్కడ వేశారు? అనేది మాత్రం ఉదాహరణ జాతకం లభించలేదు.

**3-**వృశ్చిక రాశికి కుజ-కేతువులు ఇద్దరు అధిపతులు,అలాగే కుంభ రాశికి శని,రాహువులు ఇద్దరు అధిపతులు, ఈ రాశులు లగ్నములైనపుడు, అష్టమ స్థానములైనపుడు రెండు గ్రహములబలాబలములను పరిశీలించి ఆధిపత్యం నిర్ణయించాలి. కానీ శ్రీ వేమూరి వారు ఈ నియమంకూడా పాటించలేదు.కారణం ఏమిటంటే జైమిని సూత్రరీత్యా ఈ విషయం చెప్పలేదు,వృద్ధ కారిక మాత్రమే ఈ విషయంపేర్కొన్నది.

## కళాదిభి:

ఈ పదానికి **కటపయ** కడితే శ్రీ వేమూరి వారి అంతరంగం అర్థమవుతుంది. **కళ** – 13, అంకానాం వామతో గతి: అన్న శాస్త్ర రీత్యా ఈ సంఖ్యను తిరగవేస్తే 31 అవుతుంది. ఒక రాశిలో 30 భాగలు ఉంటాయి. కానీ 31 అన సంఖ్యలో 30 దాటి ఉన్నదికనుక భాగల తరువాత వచ్చేది లిప్తలు అని అర్థంచేసుకోవాలి.

పూర్వ సంస్కృత వ్యాఖ్యాతల అభిప్రాయం మేరకు "**కళాదిభి:**" అనగా భాగలూ –లిప్తలూ పరిశీలించాలనీ, భాగలు సమానంగా వస్తే అపుడు లిప్తలలోనూ, అవీ సమానంగా వస్తే విలిప్తలలోనూ పరిశీలించాలని అభిప్రాయపడ్డారు.

**మరి** , మనం ఏది అనుసరించాలి ? ఏది ప్రామాణికం ? అని తర్కిస్తే , **శాస్త్రదృష్టం-గురోర్వాక్యం-తృతీయం ఆత్మనిశ్చయ:** .....ఈ మూడింటి రీత్యా **లిప్తలను గ్రహించాలనేదే ప్రామాణికమని** నా ఆత్మ నిశ్చితాభిప్రాయం.

కానీ శ్రీ వేమూరి వారివద్ద విద్యనభ్యసించిన శ్రీ ఏలూరిపాటి కృష్ణారావుగారు ఇది అనుసరించలేదు. నేను **1977-1978** సంllలలో శ్రీ వేమూరివారివద్ద అభ్యసించినపుడు ఫలిత భాగం- ఆరూఢలగ్నం – పదనాథాంశ దశ మాత్రమే బోధించారు.కటపయ విషయాలేవీ వివరించలేదు. ఆ తరువాత దుర్గాప్రసాద్ ద్వివేది గారి "పద్యామృతం"- తదితర సంస్కృత వ్యాఖ్యానాలూ అధ్యయనం చేసిన పిమ్మట నాకు నేనుగా పరిష్కరించుకోవడం జరిగింది. పరిశోధనాత్మకత ఆ తరువాత క్రమేణా అబ్బింది.

ఆ రోజులలో అయనాంశ గురించికూడా ఇంత చర్చ-విచేచన ఏమీ ఉండేవి కావు. శ్రీ ఆకొండి వ్యాసమూర్తిగారి వద్ద దృగ్గణితమే నేర్చుకున్నాను.జైమిని గ్రూప్లో సంస్కృత వ్యాఖ్యాతల అభిప్రాయమే చెప్పబడినది, కారణం ఏమిటంటే బాల్యంనుంచీ సంప్రదాయబద్ధంగా 20 సంllలు శాస్త్రములు పఠనం చేయడమే [వాటియందు అమితమైన ప్రీతి- ప్రాణం కంటే మిన్న]. శ్రీ వేమూరి వారి అయనాంశ పుష్యపక్ష అయనాంశ.ఈ విషయం పై తరువాత విపులంగా వివరిస్తాను.

# “పదనాథాంశ దశ”- శ్రీవేమూరి వారి విధానం[1]



- **దిలీప్ తూమాటి**

జైమిని జ్యోతిష్య శాస్త్రములో ఎన్నో దశలు ఉన్నాయి. వీటిలో చర దశ, స్థిర దశ, త్రికోణ దశ, శూల దశ, పదనాధంశ దశ మొదలగు దశలు ఉన్నాయి. శ్రీ వేమూరి రామమూర్తి శాస్త్రి గారు ఈ శాస్త్రములో అపర జైమిని అవతారులుగా ఖ్యాతి చెందారు. ఆయన కేవలం జైమిని జ్యోతిష్యాన్ని ఉపయోగించి మాత్రమే జాతకుని యొక్క పూర్తి జీవిత విశేషాలు చెప్పేవారు.

జైమిని జ్యోతిష్యములో ఏ గ్రహం అయితే ఎక్కువ డిగ్రీలు ప్రయాణించునో ఆ గ్రహాన్ని **ఆత్మకారకుడు** అంటారు, విశేషమేమిటంటే శ్రీ వేమూరి రామమూర్తి శాస్త్రి గారు ఏ గ్రహం అయితే ఎక్కువ డిగ్రీలు పొందిందో దానిని కాకుండా ఎక్కువ లిప్తలు(మినిట్స్) ప్రయాణించిన గ్రహాన్ని ఆత్మకారకుడిగా భావించేవారు, ఆయన చెప్పే జాతక విశేషాలలో జాతకుని యొక్క విద్యాభ్యాసం, తండ్రి మరణం, తల్లి మరణం వివాహం, సంతానం, ప్రమాదాలు ఏ దశలో జరుగునో ఖచ్చితంగా లెక్కకట్టి చెప్పేవారు. ఆయన చెప్పిన జాతక వివరాలు అన్ని సత్యమయ్యేవి. ఇందుకు ఉదాహరణంగా ఒకరి జాతకాన్ని ఆయన చెప్పిన విధానం మరియు ఇతరు జ్యోతిష్యులు చెప్పిన జ్యోష్యం పరిశీలిద్దాం. శ్రీ వేమూరి వారు, అధిక భాగలు పొందిన గ్రహమూ,ఆత్మకారకుడు అని వేరువేరుగా గణించేవారు. ఈ కింది

---

[1] - ఈ వ్యాసం 1978 సం॥ జూలై - అస్ట్రోలాజికల్ మేగజైన్ jaimini’s Unique Dasa system వ్యాసానికి అనువాదం- రచయిత- N.V.Sastry- 567 Page

జాతకములో అధిక భాగలు పొందిన గ్రహము= చంద్రుడు, ఆత్మ కారకుడు= బుధుడు. [ 58 లిప్తలు] DOB: 08.10.1952 @ 10 h 35 mins Lat: 17° N - Long :: 81° 48’ East







| గ్రహం | రాశి | భాగాలు | కళలు | లిప్తలు |
|---|---|---|---|---|
| రవి | కన్య | 21 | 37 | 6 |
| చంద్రుడు | వృషభం | 29 | 52 | 6 |
| కుజుడు | ధనుస్సు | 5 | 43 | 8 |
| రాహువు | మకర | 5 | 0 | 48 |
| గురువు | మేషం | 24 | 27 | 0 |
| శని | కన్య | 24 | 55 | 8 |
| బుధుడు | తుల | 0 | 58 | 8 |
| శుక్రుడు | తుల | 19 | 55 | 8 |

ఈ జాతకుడి జాతక చక్రంలో **శనిదశ** గురించి వివరించడం జరిగింది. పరాశర జ్యోతిష్యం అనుసరించే జ్యోతిష్యులు ఈ జాతకుడికి శనిదశ 38వ వయస్సులో ప్రారంభమవుతున్నది అని , కనుక ఆ దశలో ఈ జాతకుడి వృత్తి రీత్యా ఎన్నో ఇబ్బందులు పడి నిలకడ కోల్పోతాడని ఒక ప్రఖ్యాత జ్యోతిష్యులు అయిన **ఆర్.లక్ష్మణన్** గారు వివరించారు.

మరి కొంతమంది ప్రముఖ జ్యోతిష్యులు ఆ శని దశలో అనారోగ్యం పాలవుతాడని, ఆదాయం సగానికి సగం పడిపోతుందని జ్యోశ్యం చెప్పారు. కానీ వేమూరి రామమూర్తి శాస్త్రిగారు మాత్రం ఆ దశ సంవత్సరాల్లో ఈ జాతకుడు ఇంకా ఉన్నతమైన ఆదాయాన్ని సంపాదించి లక్షలు గడిస్తాడని ఆయన జైమిని జ్యోతిష్యం విధానంతో జ్యోశ్యం చెప్పారు. ఇక్కడ శాస్త్రి గారు రాశి చక్రం కాకుండా నవాంశ చక్రాన్ని ఉపయోగించి గణించారు.

ఈ జాతకుడి నవాంశ చక్రంలో **ధనారూఢం** మీన రాశిలో పడి, అందులో ఉచ్చ పొందిన శుక్రుడు స్థితి పొందెను. శాస్త్రి గారి జ్యోతిష్యం ప్రకారం ఈ జాతకుడికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని అతని వృత్తితో పాటు కళారంగంలో కూడా అధిక ఆదాయాన్ని సంపాదించునని జ్యోశ్యం చెప్పారు.

**08-10-1952 (12 సం.) -** సింహరాశి దశ –

నీటి గండాలు, తండ్రికి విజయం, విద్యలో ఆటంకాలు

**08-10-1964 (6 సం.) -** మకరరాశి దశ –

1965లో కుటుంబంతో సహా స్థాన చలనం, విద్యలో ఆటంకాలు జరుగుతుంది.

(సహజంగా ఈ దశలో సా&థ న చలనం)

**08-10-1970 (5 సం.)** – మిధునరాశి దశ –

విద్యారంగంలో అదృష్టం వచ్చి కళారంగంలో ఉన్నతమైన ప్రతిభతో డిగ్రీ సంపాదించును. ఇది 1975లో జరుగును.

**08-10-1975 (10 సం.) -** వృశ్చికరాశి దశ –

వృత్తిలో నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి జరుగును. 1977 నుంచి 1981 మధ్యలో ఏదో ఒక కారణంతో ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు నిలిపివేయబడును.

**08-10-1985 (2 సం.) -** మేషరాశి దశ –

వృత్తిలో విజయం, అధిక సంపాదన, మనశ్శాంతి, ఆస్థి కూడగట్టుకొనుట.

**08-10-1987 (12 సం.)** – కన్యారాశి దశ –

ఈ దశలో లక్షలు సంపాదించుట, స్థిరాస్తులు పొందుట జరుగును. తల్లి మరణం 1986లో సంభవించును. అక్టోబర్ 1985 ముందు తల్లితండ్రులకు ఏ ప్రాణ గండం ఉండదు.

**08- 10- 1999 (7 సం.) –** కుంభరాశి దశ – వ్యాపారములో పెట్టుబడి పెట్టుట, అధిక ఆస్థి కూడగొట్టుట జరుగుతుంది.

ఇక దశను పరిశీలిస్తే ఒక రాశి అధిపతి గ్రహం తన స్వక్షేత్రం నుంచి ఎన్నిరాశులు ప్రయాణించునో అన్ని సంవత్సరములు ఆ రాశి దశాసంవత్సరాలు అగును. ఇక్కడ రెండు విధానాలు, బేసి రాశి అయితే ఆ రాశి నుంచి ముందుకి లెక్కించి ఆ రాశి నాధుడు ఏ రాశిలో ఉన్నాడో అన్ని రాశుల సంఖ్య ఆ రాశి దశా సంవత్సరాలు అగును.

అదే సరి రాశి అయితే వెనక్కి లెక్కించి ఆ రాశి నాథుడు ఏ రాశిలో ఉన్నాడో అన్ని రాశుల సంఖ్య ఆ రాశి దశాసంవత్సరాలు అగును. ఇక ఈ జాతకాన్ని పరిశీలిస్తే మొదటి రాశి దశ సింహం, ఆ రాశి నాథుడు అయిన రవి గ్రహం వ్యయ స్థానంలో ఉన్నాడు. కనుక ఆ రాశి దశకు ముందునుంచి లెక్కించగా 12 సంవత్సరాలు దశా సంవత్సరాలు అగును.

తరువాతి రాశి దశ మకరం. ఈ రాశి సరిరాశి కనుక ఆ రాశి నుంచి వెనక్కి లెక్కకడితే ఆ రాశినాధుడు ఆరవ స్థానంలో ఉన్నాడు. కనుక ఆ రాశి దశ ఆరు సంవత్సరాలు.

ఇక పరాశర జ్యోతిష్యాన్ని అనుసరించి రవి, శనుల కలయిక ఫలితం తండ్రి కొడుకల మధ్య మంచి బాంధవ్యాలు లోపించునని సూత్రం పేర్కొన్నది. కానీ శాస్త్రి గారి అభిప్రాయం ప్రకారం ఆ తల్లిదండ్రులకి ఇతడొక్కడే సంతానం. ఇతను తల్లిదండ్రుల చివరి వరకు తల్లిదండ్రుల దగ్గరే ఉండి వారిని పోషించును. ఈ సూత్రం అయిదుగురు సంతానం కలిగిన తల్లిదండ్రుల విషయంలో కూడా ఇలాగే జరిగింది.

ఒక్కసంతానం తప్ప మిగతా నలుగురు సంతానం విదేశాలలో స్థిరపడటం జరిగింది. ఈ జాతకుడు వృత్తిలో బాగా స్థిరపడి తల్లిదండ్రుల వద్దే ఉంటాడు. పాపగ్రహాలు చతుర్ధ సప్తమ స్థానాల్లో ఉంటే ఆ జాతకుడు అనేక మంది శత్రువులను కలిగి ఉంటాడు. కానీ

జైమిని జ్యోతిష్యం ప్రకారం నాలుగో వంతు శత్రువులు ఆరూఢ లగ్నానికి వ్యయస్థానంలో ఉండుట వలన ఈ జాతకుడికి శత్రువులు లేరు. ఈ జైమిని జ్యోతిష్య సూత్రం పరాశర జ్యోతిష్యానికి విరుద్ధంగా ఉండి మరియు జాతకాల్లో సత్యమవటం జరిగింది.

*******

# కారకాంశ- మంత్రోపాసన



- డా. సుందరి ప్రఖ్యా

**"కారకాంశ"** అనే పదం మనకు జైమిని జ్యోతిష్యంలో కనిపిస్తుంది. కారకాంశ అంటే ఆత్మకారకుడు నవాంశలో ఏ రాశిలో వుంటే అది కారకాంశ రాశి అవుతుంది. ఆ రాశ్యదిపతి స్వరాశిలో వుంటే అది స్వాంశ అయి బలము కలిగి వుంటుంది.

జైమిని మహర్షి సూత్రముల ప్రకారం కారకాంశ రాశిలో ఉన్న గ్రహమును బట్టి మరియు కారకాంశ రాశి కి ౯ వ ( తొమ్మిదవ )భావంలో ఉన్న గ్రహముని బట్టి జాతకుని ఆచారం / ఆనాచారం, భక్తి, ఉపాసన అనే విషయములను చెప్పవచ్చును. అసలు ఉపాసన / మంత్ర జపం ఎందుకు చెయ్యాలి అని ఆలోచిస్తే, శిశువు తల్లి గర్భం నుండి బయటకు వచ్చినప్పటి నుండి గ్రహాధీనుడవుతాడు.

బ్రహ్మాండ రహస్యములన్ని కాల బద్ధమై ఉండును. కాల స్వరూపమే పరమాత్మ. కాబట్టి రవ్యాది గ్రహముల అధిదేవతల ఆరాధన, జప, హెూమముల ద్వారా భగవదనుగ్రహం సులభంగా పొందవచ్చునని మహర్షుల వాక్యం.

"కర్తురాజ్ఞయా ప్రాప్యతే ఫలం, కర్మతజ్జడం" అని మహర్షుల వచనం. అంటే కర్త అయిన ఈశ్వరుడు కర్మఫల దాత , కర్మ జడస్వరూపమైనది. అది స్వతంత్రంగా ఫలితాన్ని ఇవ్వలేదు. ఈశ్వరుడు కర్త అయితే మనం ఎందుకు ఫలితం అనుభవిస్తున్నాం అంటే?

అంతా మనమే చేస్తున్నాం అనే భావన మనలో ఉండటమే. జీవుడు తల్లి గర్భము నుండి విడివడినదిగా 12 సం॥ ల వరకూ తల్లిదండ్రుల పూర్వజన్మల యందు చేసుకొనిన సుకృత, దుష్కృత ఫలములను అనుభవించుట, తరువాత జీవుడు తాను జన్మాంతరములందు చేసుకొనిన కర్మలను అనుభవించుట జరుగును. మొదటి 4 సంవత్సరములు- తల్లి దోషములు, తరువాతి 4 సంవత్సరములు తండ్రి దోషములు, తరువాతి 4 సంవత్సరములు శిశువు యొక్క బాలారిష్టములు జాతకుని బాధించును.

కనుక మన పూర్వ కర్మల లోని సుకృత, దుష్కృత కర్మ ఫలితాలే ,వాసనలుగా జీవుని సూక్ష్మ శరీరమును అంటి పెట్టుకొని వుండటం జరుగుతుంది.

జీవుడు సత్కర్మల వలన సుఖములను, దుష్కర్మల వలన దు:ఖములను అనుభవించుట జరుగును. జాతకము లోని దుష్కర్మల ఫలితాన్ని, దోషాలను తగ్గించుటకు సంబందిత గ్రహాల జపం, హొమం, ఆరాధన చేయ వలసి వుంటుంది. జాతకం లోని దోషాలకు గ్రహాలకు, వారి అధి దేవతలకు ఎందుకు జపం చేయాలి అని ఆలోచిస్తే, గ్రహాలను సేవిస్తే భగవంతుని సేవించినట్లే. మానవుడు సద్య: ఫలాభిలాషి, వెంటనే ఫలాన్ని అభిలషిస్తాడు. ఎంతో కాలం నిగ్రహంతో సేవిస్తే కాని భగవత్ దర్శనం దొరకదు. కాని రవ్యాది గ్రహ రూపాలలో సేవిస్తే సత్వర ఫలితాలు కలుగుతాయని పెద్దల వచనం. జాతకం లోని గ్రహదోష నివారణకు జప, పూజ, దాన, హొమములు చేయుట వలన ఫల సిద్ధి కలుగును.

ముఖ్యముగా మంత్ర జపం వలన గ్రహ శాంతి జరుగుతుంది అనుటలో అతిశయోక్తి లేదు. “మననాత్ త్రాయతే ఇతి మంత్ర:“ - మననం వలన రక్షించేది మంత్రం. మంత్ర జపం వలన మనసు పవిత్రమై సమస్యకు పరిష్కార శక్తి కలుగుతుంది.

